# SELF ASSESSMENT MODEL PAPER - IV

## ప్రథమభాష – తెలుగు

### మాదిరి ప్రశ్నా పత్రము –2024–25

### (Model Question Paper)

తరగతి : 9 ] గరిష్ఠ మార్కులు: 35 [ సమయం: 60 నిముషాలు

విద్యార్థి పేరు :------------------------------------------ క్రమసంఖ్య:----------

**I. అవగాహన - ప్రతిస్పందన:** **8 మా**

**1. ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 మా**

**సిరి ప్రవర్తిల్లు చుండును జిహ్వ కొలది**
**హితదాధీనమగుచు స్నేహితము నడచు**
**దానవే బంధనము ప్రాణహాని ధ్రువము**
**కనపడని కర్ణ ధారి కుంభినికినాల్క.**

అ) లక్ష్మీదేవి ఎక్కడ ఉండదు ?

ఆ) మనం దేనిని జాగ్రత్తగా పెట్టుకోవాలి ?

ఇ) పై పద్యంలో భూమిని నడిపే నావికుడు అని దేని గురించి చెప్పారు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**2. క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 మా**

చదువుకోసం నేను మొట్టమొదట వెళ్ళిన పొరుగూరు 'వల్లూరు'. ఇది మా రామచంద్రాపురం తాలుకాలో మండపేటకు రెండు మూడు మైళ్ళల్లో వున్న గ్రామం. ఇది పెద్ద రైతాంగంతో, పాడిపంటలతో తులతూగుతున్న ఊరు. ఈ గ్రామంలో మాకు విద్య నేర్పు వారు గుంటూరి సీతారామశాస్త్రి గారు. వీరి స్వగ్రామం 'జల్లిసీమ'లో మోగల్లు. వీరిని తమకు విద్యను నేర్పాలని కోరి వల్లూరు నివాసులు సంవత్సరానికింత పైకం చెల్లిస్తూ తమ వూరిలో నిల్పుకున్నారు.

www.chaduvu.in

**ప్రశ్నలు :**

అ) రచయిత చదువు కోసం ఏ ఊరు వెళ్లాడు ?

ఆ) రచయితకు విద్య నేర్పు గురువు ఎవరు ?

ఇ) గుంటూరి సీతారామశాస్త్రి గారి సొంత ఊరు ఏది ?

ఈ) పై పేరా ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత :** **16 మా**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి** **2 x 4 = 8 మా**

**3. 'మాట మహిమ'** పాఠ్యభాగ కవయిత్రిని గురించి రాయండి.

**4. 'ఆత్మకథ'** ప్రక్రియ గురించి రాయండి.

**క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాల్లో సమాధానం రాయండి.** **1x 8 = 8 మా**

**5. 'మన మాటలే మన గౌరవం'** అనే అంశంపై వ్యాసం రాయండి.

(**లేదా**)

నేటి విద్యా విధానంలో విద్యార్థులకు లభిస్తున్న సౌకర్యాలను తెలియజేస్తూ కరపత్రం తయారు చేయండి.

## III. భాషాంశాలు : **11 మా**

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి**

**6. ఎక్కడి మంత్రతంత్రముల వెక్కడి చక్రము లేద పాచికల్**

(**గురు లఘువులు గుర్తించి, గణవిభజన చేసి పద్యం పేరు రాయండి**) **2మా**

**7. 'కంకణం దాల్చు'** ఈ జాతీయాన్ని ఏ అర్థంలో / సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. **2** **మా**

**8.** సీతా రామశాస్త్రి గారు గొప్ప విద్యా **పారంగతుడు**. (**గీతగీసిన పదానికి అర్థాన్ని రాయండి**) **1 మా**

**9.** **స్త్రీ**లను గౌరవించడం మన సంప్రదాయం . (**గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి**) **1 మా**

**10.** విద్యార్థుల హస్తభూషణం **పుస్తకం**. (**గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి**) **1 మా**

**11.** గాయత్రి **పూనిక** ఏ మాత్రం సఫలం అవుతుందో చూడాలి. (**గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి**) **1 మా**

**12.** ఆ **పండుటాకు**లను ఏరుకొని ఏం చేస్తావేంటి! (**గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో రాయండి**) **1 మా**

**13.** మేము తిన్న **మధుర పదార్థం** చాలా బాగుంది. (**గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి**

**14.** తమ శిష్యులందరిలోను నాకే అగ్రతాంబూలంబునిచ్చిరి. (**ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి**) **1 మా**